# 8

# పరిచారకులను నియమించు కార్యక్రమం: "నన్ను సేవకునిగా చేయుము"

పరిచారకుల నియామక కార్యక్రమ విధానం ఈ సంచికలోనే ఇంతకు ముందు చెప్పిన పెద్దల నియామక కార్యక్రమ విధానాన్నే ఉపయోగించాను. చదువవదగిన వాక్యభాగములు, సూచనలు పరిచారకుల పనికి సంబంధించినవి. ఈ పుస్తకములో ఆకరిలో ఉన్న పరిచారకుల నియామక విధానం కొంచెం అదే రీతిగా ఉన్నా, ఎన్నో విధాలుగా అది భిన్నంగా ఉంటుంది. మొదటిగా, కార్యక్రమ వివరాలు ఒక పేజీపై ముద్రించబడి అందరికీ అందించబడతాయి. తద్వారా ఏం జరుగుతుందో అందరూ ఎరిగియుంటారు. అలాగే మత్తయి 20:25-28ను అందరు ఒకే తర్జుమాలో పెద్దగా ఏకంగా చదువగలరు. అలాగే "పరిచారకుని కీర్తన" అన్న పాటకూడా అందులో ఉంటుంది. రెండవ తేడా ఏమంటే, ఇందులో అంశమునకు సంబంధించిన క్లుప్త సందేశం కూడా ఉంటుంది.

### గమనిక

సంఘంలో పెద్దలు లేకుండా పరిచారకులు ఉండకూడదని (ఆధీకృతంగా) ఎంతో మంది అంగీకరిస్తారు. పరిచారకుల నియామక కార్యక్రమంలో ఈ పుస్తకములో ఆకరిలో ఇయ్యబడిన కార్యక్రమ విధానంలో పెద్దలకు ప్రముఖ పాత్ర ఉండాలి.

కార్యక్రమ కూడికలో, ప్రారంభ సూచనలు చెప్పి, ప్రసంగం చేసి, పిలుపు నిచ్చి అది సాఫీగా సాగేలా చూస్తాను. ఈ సంచికలో "నీవు ఏమవ్వాలనుకుంటున్నావు?" అన్న క్లుప్త సందేశం ఇయ్యబడింది. "పరిచారకుల గీతాన్నీ" మీరుపయోగిస్తారనుకుంటున్నాను. మీకు ఆ పాట తెలియకపోతే, ఆ పాటలోని పదాల్ని సంఘంతో కలిపి బిగ్గరగా చదవండి. అందులోని ఆర్ధ్రత అందరికీ అర్థమవుతుంది. (తరువాత పాఠం చూడుము).

పరిచారకులను పరిచయం చేసిన తరువాత సంఘంలో వారి పాత్రలు (వారి బాధ్యతలు) ఏమిటో వివరించండి దీని విషయమై పెద్దలు ఆలోచించి స్థిరాభిప్రాయానికి రావాలి. ఎవరు ఎటువంటి విధులు నిర్వర్తించాలన్న విషయమై అతడు ఆ పనిని చేయగలడా లేదాయని ఆలోచించాలి పరిచారకులు ఏ పని చేయాలన్న అవగాహన లేకుండడంకంటే, సంఘం సరిగా నడుపబడేలా, కొన్ని విషయాల్లో సంఘానికి స్పష్టత రావాలి. ప్రతి పరిచారకునికి ఏ బాధ్యత ఉందన్న విషయమై స్పష్టత రావడం ద్వారా మరో ప్రయోజనం ఉంది. ఫలానా విషయమై సంఘస్థులను ఏదైనా, సందేహం, అవసరత వస్తే పెద్దల యొద్దకు వెళ్లకుండా, వీరిని సంప్రదించవచ్చు. సంఘం చిన్నదిగా ఉంటే, ప్రతి పరిచారకుని విధులను మామూలుగానే ప్రకటింపవచ్చు. ఒకవేళ సంఘం పెద్దగా ఉంటే, పరిచారకుల సంఖ్య ఎక్కువగా ఉండి, వారి విధులు విస్తారంగా ఉంటే వాటిని ఒక కాగితం మీద వారిపేర్లు విధులను వ్రాసి కార్యక్రమ విధాన కాగితంతో దీన్ని కూడా అందించవచ్చు.

"పెద్దల నుండి విధులు"ను ఒక పెద్ద అందిస్తే, పరిచారకుల్లో ఒకరు "పరిచారకుల ప్రతిస్పందన"ను అందించవచ్చు.

ఈ కూడికలో నా పిలుపు రోమీయులకు 6:3–6, 17, 18 మీద ఆధారపడి ఇయ్యబడింది. మనం బాప్తిస్మం పొందినప్పుడు మనం దేవుని పరిచారకులమవుతామని ఇది తెలియజేస్తుంది. ఇంకనూ బాప్తిస్మం పొందినవారు బాప్తిస్మం ద్వారా దేవునికి, మానవులకు పరిచారకులవుతారని సంఘస్థులను ప్రోత్సహించాను.

నా ప్రసంగం ఎనిమిది నిమిషాలసేపు సాగింది. "పెద్దలనుండి విధులు" ఎనిమిది నిముషాల సేపు సాగగా, ప్రారంభం నుండి చివరి వరకు గంటా పదిహేను నిముషాలు పట్టింది.[1]

సూచన

[1]ఈ కార్యక్రమ విధానంలో ప్రకటనలు చేర్చబడలేదు. ప్రకటనలు చేయాలంటే, సాధారణ సమయాన్నే కేటాయించింది.